TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 73 | బుధవారం 30-10-2024 | పేజీలు : 5 | వెల :4/-

## కులగణనలో తెలంగాణ ఒక మోడల్ : డిప్యూటీ సీఎం భట్టి



హైదరాబాద్: రాష్ట్రంలో చేపట్టనున్న కులగణన దేశవ్యాప్తంగా ఒక మోడల్ గా నిలుస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం సచివాలయంలో సామాజికవేత్తలు, మేధావులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమావేశమయ్యారు. కులగణనలో చేయాల్సిన మార్పులు, చేర్పులు ఇంకా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారితో సమాలోచనలు జరిపారు.రాష్ట్రంలో వచ్చే నెల 6 నుంచి చేపట్టనున్న కులగణనకు సంబంధించి కార్యాచరణ ప్రణాళిక, దిశా నిర్దేశం చేయడానికి మంగళవారం కలెక్టర్లతో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి సమాచారం తీసుకునేందుకు ఇంకా ఎలాంటి ప్రశ్నలు వేస్తే బాగుంటుంది అని వారిని సలహాలు అడిగారు.

రాష్ట్రవ్యాప్తంగా 300 మంది సామాజికవేత్తలు, మేధావులు, అభ్యుదయ వాదులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాలను, సందేశాలను పరిగణలోకి తీసుకుంటామని అన్నారు. వీరితో పాటు కుల సంఘాలు, యువజన సంఘాలను పిలిచి వారి అభిప్రాయాలు తీసుకుంటామని తెలిపారు.%వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని మాట్లాడుతూ%ౌ% ఎన్నికలకు ముందు కామారెడ్డిలో నిర్వహించిన బీసీ డిక్లరేషన్ బహిరంగ సభలో కులగణన చేస్తామని ప్రకటించామని, ఆ తర్వాత కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో కూడా ఈ అంశాన్ని పొందుపరిచామని చెప్పారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అసెంబ్లీలో తీర్మానం చేసి ఇచ్చిన హామీని అమలు చేయడానికి కార్యరూపం తీసుకువచ్చామని తెలిపారు. పాత కమిషన్ కాలం ముగిసిన వారంలోపే కొత్త బీసీ కమిషన్ వేశామని, బీసీ సంక్షేమం అభ్యున్నతి పట్ల ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం అని తెలిపారు. ఈ సమావేశంలో

మిగతా 2లో

## నేను ఫుట్‌బాల్ ప్లేయర్‌ను...

# గేమ్ ప్లాన్ తెలుసు

- మూసీ నదిని బాగుచేసేవాడు ఒకడొచ్చాడని ప్రజలకు తెలిసిందన్న రేవంత్ రెడ్డి
- 55 కిలోమీటర్ల మేర మూసీ పునరుజ్జీవం చేస్తే అద్భుత నగరమ-వుతుందని వ్యాఖ్య
- కేటీఆర్, హరీశ్ రావు, ఈటల అందరూ సలహాలు ఇవ్వవచ్చు అని సూచన
- మూసీ పునరుజ్జీవ పనులపై ప్రభుత్వం ముందుకు వెళుతుందన్న ముఖ్యమంత్రి
- నవంబర్ 1వ తేదీన పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడి
- సచివాలయంలో పిచ్చాపాటిగా మాట్లాడిన ముఖ్యమంత్రి

హైదరాబాద్ : మూసీ నదిని బాగు చేసేవాడు ఒకడొచ్చాడని ప్రజలకు తెలిసింది... నేను ఫుట్‌బాల్ ప్లేయర్‌ను... గేమ్ ప్లాన్‌పై నాకు పూర్తి స్పష్టత ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సచివాలయంలో మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. ఈ సందర్భంగా మూసీ ప్రాజెక్టు పునరుజ్జీవం అంశంపై స్పందించారు. 55 కిలోమీటర్ల మేర మూసీ పునరుజ్జీవమైతే భాగ్యనగరం అద్భుత నగరం అవుతుందన్నారు. ప్రజలను ఇబ్బందిపెట్టి తాము భూములు తీసుకునేది లేదని స్పష్టం చేశారు. మూసీ కోసం భూములు ఇచ్చే వారికి వంద శాతం న్యాయం చేస్తామన్నారు. మూసీని ఎన్జీవోలు వ్యతిరేకిస్తే అర్థం ఉంటుందని, కానీ బీఆర్ఎస్ ఎందుకు వ్యతిరేకిస్తుందో అర్థం కావడం లేదన్నారు.




అంతర్జాతీయ స్థాయి అవగాహన ఉన్న కేటీఆర్‌కు మూసీని ఎలా బాగు చేయాలో తెలియదా అని ఎద్దేవా చేశారు. కేటీఆర్ నుంచి కూడా సలహాలను ఆహ్వానిస్తున్నామన్నారు. మూసీకి సంబంధించి కేటీఆర్‌తో పాటు హరీశ్ రావు, ఈటల రాజేందర్ కూడా తమ ప్రతిపాదనలు పంపించాలన్నారు.ముఖ్యమంత్రి కావాలనే తన కల నెరవేరిందని, అంతకుమించిన పెద్ద కలలు మాత్రం తనకు లేవన్నారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం ప్రాజెక్టు, విద్యుత్ కొనుగోళ్ల అంశాలపై విచారణ జరుగుతుందన్నారు. ఎలాంటి రాజకీయ కక్ష సాధింపు లేకుండా పారదర్శకంగా విచారణ ఉంటుందన్నారు.

ప్రజలకు మంచి చేయాలని మాత్రమే అనుకుంటున్నామని, కాబట్టి రాజకీయంగా నష్టం జరిగినా తాము సిద్ధంగానే ఉన్నామన్నారు. కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తే తాము అధికారంలోకి వచ్చాక రుణమాఫీ చేశామన్నారు. ఉద్యోగులకు ఒకటో తేదీన వేతనాలు, సంక్షేమ పథకాల అమలు... ఇలా అన్నీ చేస్తున్నామన్నారు.మూసీ నది పునరుజ్జీవ పనులకు ముహూర్తం ఖరారైంది. మూసీ పునరుజ్జీవ పనులపై తమ ప్రభుత్వం ముందుకే వెళుతుంది తప్ప వెనక్కి తగ్గేది

మిగతా 2లో

## మద్యం ఎంఆర్‌పీ ఉల్లంఘిస్తే రూ.5లక్షల జరిమానా : సీఎం చంద్రబాబు



అమరావతి: ఇటీవల కాలంలో మద్యం, ఇసుక వ్యవహారాల్లో పెద్ద ఎత్తున విమర్శలు తలెత్తుతున్నాయి. మరో వైపు ఇసుకపై వస్తున్న ఆరోపణలను కూడా దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర సచివాలయంలో సోమవారం అధికారులతో అత్యవసర సమీక్ష నిర్వహించారు. ఈ క్రమంలో ప్రజల జేబులను గుల్ల చేసే వారిని ఉపేక్షించొద్దని ముఖ్యమంత్రి

మిగతా 2లో

## యాపిల్ సంస్థ తయారీ యూనిట్ ఏర్పాటుకు ఏపీ అనువైన ప్రదేశం: మంత్రి నారా లోకేశ్

- అందుబాటులో నైపుణ్యం గల కార్మికులు, మెరుగైన మౌలిక సదుపాయాలు ఉన్నాయన్న మంత్రి
- ఒకసారి ఏపీని సందర్శించి పెట్టుబడుల అవకాశాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి
- యాపిల్ వైస్ ప్రెసిడెంట్ ప్రియా సుబ్రహ్మణ్యంకు మంత్రి లోకేశ్ ఆహ్వానం



2

- పబ్లిక్ హియరింగ్ ద్వారా ఛార్జీలు పెంచకుండా ఈఆర్సీని ఒప్పించగలిగామన్న కేటీఆర్
- తద్వారా ప్రజలపై రూ.18,500 కోట్ల భారం పడకుండా ఆపామని వెల్లడి
- రాష్ట్ర చరిత్రలో పెంపు ప్రతిపాదనను ఈఆర్సీ తిరస్కరించడం ఇదే మొదటిసారన్న కేటీఆర్

## విద్యుత్ ఛార్జీల పెంపును ఈఆర్సీ తిరస్కరించింది... సంబరాలు చేయండి: కేటీఆర్



హైదరాబాద్: విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనను ఈఆర్సీ (విద్యుత్ నియంత్రణ మండలి) తిరస్కరించినందుకు గాను తెలంగాణవ్యాప్తంగా సంబరాలు జరపాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. 10 నెలల కాలంలోనే రూ.18,500 కోట్ల విద్యుత్ ఛార్జీల పెంపునకు ప్రతిపాదనలను ప్రభుత్వం చేసిందని, కానీ ప్రధాన ప్రతిపక్షంగా వాటిని వ్యతిరేకించాలని పబ్లిక్ హియరింగ్‌లో పాల్గొని ఈఆర్సీని బీఆర్ఎస్ ఒప్పించగలిగిందన్నారు. తద్వారా ప్రజలపై రూ.18,500 కోట్లు భారం పడకుండా ఆపగలిగామని, ఇందుకు విజయ సూచికగా సంబరాలు నిర్వహించాలన్నారు. జిల్లా కేంద్రాలు, నియోజకవర్గ కేంద్రాల్లో సంబరాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర చరిత్రలో ప్రధాన ప్రతిపక్షం వాదన విని ఛార్జీల పెంపు ప్రతిపాదనలను ఈఆర్సీ తిరస్కరించడం ఇదే మొదటిసారి అన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా

మిగతా 2లో

## వన్య ప్రాణులను వేటాడితే కఠిన చర్యలు



అమరావతి: వన్యప్రాణులను వేటాడడం.. చంపడం.. అక్రమ రవాణా వంటి చర్యలకు పాల్పడితే కఠినమైన చర్యలు ఉంటాయిని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. అడవులు, వన్యప్రాణులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పినట్లు మనది వసుధైక కుటుంబమని.. భూమ్మీద మనతో పాటు మనుగడ సాధిస్తున్న జంతువులు, చెట్లు చేమలు, పశు పక్షాదుల పట్ల కరుణ చూపాలని పవన్ కళ్యాణ్ అన్నారు. వన్యప్రాణుల సంరక్షణ కోసం సోమవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో అటవీశాఖ యాంటీ పోచింగ్ సెల్ రూపొందించిన పోస్టర్‌ను విడుదల చేశారు. వన్యప్రాణుల వేట లేదా అక్రమ రవాణా గురించి సమాచారం ఉంటే యాంటీ-పోచింగ్ సెల్‌కు తెలియజేయడానికి టోల్ ఫ్రీ నంబర్ 18004255909 ను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... "వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 ప్రకారం వన్యప్రాణులను వేటాడడం, చంపడం, అక్రమ రవాణా చేయడం నిషిద్ధం, ఎవరైనా వన్యప్రాణులను వేటాడి, అటవీ సంపదను ధ్వంసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం బాధ్యతగా పనిచేస్తుందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ముఖ్యంగా అటవీశాఖ అధికారులు విధులకు కట్టుబడి ఉందని తెలిపారు. ఇటీవల చిత్తూరు జిల్లా కౌండిన్య అభయారణ్యంలో చిరుతపులిని చంపిన నిందితులను అటవీశాఖ అధికారులు మూడు రోజుల్లో పట్టుకుని రిమాండ్‌కు తరలించామని.. పల్నాడు జిల్లాలో అరుదైన జంతువును చంపిన నిందితులను రోజుల వ్యవధిలోఅదుపులోకి తీసుకున్నారని పవన్ అన్నారు. వన్యప్రాణులను ఎవరైనా వేటాడినా, చంపినా, అక్రమంగా రవాణా చేసినా అటవీశాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. వన్యప్రాణుల సంరక్షణ కోసం 18004255909 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. అటవీ సంపదను ఎవరైనా నాశనం చేసినా, అక్రమ మైనింగ్‌కు పాల్పడిన అటవీ శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలని పవన్ కళ్యాణ్ కోరారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ అనంతరాము, పీసీసీఎఫ్ శ్రీ చిరంజీవ్ చౌదరి, అటవీ శాఖ ఉన్నతాధికారులు శ్రీ ఎ.కె. నాయక్, శ్రీ శరవణన్, శ్రీ రాహుల్ పాండే, శ్రీమతి శాంతిప్రియ పాండే తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ఏపీని అభివృద్ధి

- కేంద్రం అన్ని విధాలా సహకరించేందుకు సిద్ధం
- రాజకీయ గొడవలు, పంతాలు, పట్టింపులను వదిలిపెట్టండి
- కలిసికట్టుగా పనిచేయండి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చండి
- వైజాగ్ "రోజ్ గార్ మేళా"లో మంత్రి బండి సంజయ్



విశాఖపట్నం : కేంద్రంలో, ఆంధ్రప్రదేశ్ లో డబుల్ ఇంజిన్ పాలన కొనసాగుతున్నందున గతంతో పోలిస్తే ఏపీని రెట్టింపు స్థాయిలో అభివృద్ధి చేసుకునే అవకాశాలున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. రాజకీయాలను, పంతాలు, పట్టింపులను పక్కనపెట్టి అభివృద్ధికి సహకరించాలని, తద్వారా ప్రజల ఆకాంక్షలను నెరవేరుద్దామని పిలుపునిచ్చారు. విశాఖపట్నంలో

మిగతా 2లో

## జూబ్లీహిల్స్‌లో రోడ్డు ప్రమాదాలపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు..

- బడా బాబులకు చురక
- బడాబాబులు సంపాదిస్తుంటే వారి పిల్లలు పబ్‌లలో హంగామా చేస్తున్నారని వ్యాఖ్యానించిన హైకోర్టు
- జూబ్లీహిల్స్‌లో 55 నుండి 60 పబ్‌లు ఉన్నాయని వ్యాఖ్య




హైదరాబాద్: పబ్‌లకు సంబంధించి కొన్ని నిబంధనలు పెట్టాలని, పబ్‌ల బయట డ్రైవ్‌లు పెట్టి ప్రమాదాలు నివారించాలని సూచనహైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదాలపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. బడా బాబులకు చురకలు అంటే విధంగా ఈ వ్యాఖ్యలు ఉన్నాయి. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ ప్రాంతాల్లో నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతుండటంపై హైకోర్టు కీలక కామెంట్స్ చేసింది. 'జూబ్లీహిల్స్‌లో 55 నుంచి 60 పబ్‌లు ఉన్నాయి. రోడ్ నెంబర్ 12, రోడ్ నెం.36లో రోజుకో ప్రమాదం జరుగుతోంది. బడాబాబులు సంపాదిస్తుంటే వారి పిల్లలు పబ్‌లలో హంగామా చేస్తున్నారు. ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాలు చేస్తున్నారు' అంటూ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. పబ్‌లకు సంబంధించి కొన్ని నిబంధనలు విధించాలని, పబ్‌ల బయట డ్రైవ్‌లు నిర్వహిస్తూ ప్రమాదాలు నివారించాలని అడిషనల్ అడ్వొకేట్ జనరల్‌కు హైకోర్టు సూచించింది.

మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY
బుధవారం 30 అక్టోబర్ 2024

# యాపిల్ సంస్థ తయారీ యూనిట్ ఏర్పాటుకు ఏపీ అనువైన ప్రదేశం: మంత్రి నారా లోకేశ్

**అమరావతి:** ప్రపంచంలోనే అత్యంత విలువైన కంపెనీగా పేరొందిన యాపిల్ సంస్థ కేంద్ర కార్యాలయాన్ని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ సందర్శించారు. ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) ప్రియా బాలసుబ్రహ్మణ్యంతో శాన్ ఫ్రాన్సిస్కోలోని ఆ సంస్థ ప్రధాన కార్యాలయంలో ఆయన భేటీ అయ్యారు. విజనరీ లీడర్ చంద్రబాబునాయుడు నేతృత్వంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఏపీలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా మంత్రి లోకేశ్ కోరారు. ఈ సందర్భంగా యాపిల్ సంస్థ ఉత్పత్తులు, ఎలక్ట్రానిక్ పరికరాల రంగంలో జగజ్జేతగా నిలచిన తీరును ప్రియా బాలసుబ్రహ్మణ్యం వివరించారు. యాపిల్ సంస్థ ప్రపంచవ్యాప్తంగా అత్యంత విశ్వసనీయమైనదిగా పేరొందిన ఐఫోన్, మ్యాక్, వాచ్‌లు, క్లౌడ్ సేవలు, యాప్ స్టోర్, యాపిల్ మ్యూజిక్ లను అందిస్తుందని తెలిపారు. ప్రస్తుతం 3.57 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ తో ప్రపంచంలోనే అత్యంత విలువైన కంపెనీగా కొనసాగుతోందని చెప్పారు. గతేడాది 383.29 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని పొంది నమ్మకానికి, నాణ్యతకు మారుపేరుగా నిలుస్తోందని ప్రియా బాలసుబ్రహ్మణ్యం తెలిపారు.మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... యాపిల్ వైస్ ప్రెసిడెంట్ గా కంపెనీ సప్లయ్ చైన్, తయారీ కార్యకలాపాల నిర్వహణలో ప్రియా బాలసుబ్రహ్మణ్యం పోషిస్తున్న పాత్ర అభినందనీయమన్నారు. భారతదేశంలో యాపిల్ కార్యకలాపాల విస్తరణకు ఏపీకి ఆహ్వానించారు.

అద్భుతమైన మౌలిక సదుపాయాలు, స్నేహపూర్వక వ్యాపార విధానాలతో ముందుకు సాగుతున్న తమ ప్రభుత్వం.. యాపిల్ విస్తరణకు అవసరమైన మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉందన్నారు. ఏపీలోని నాలుగు ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్లలో వారికి అనుకూలమైన ప్రాంతాన్ని ఎంచుకోవచ్చని తెలిపారు. యాపిల్ సంస్థ కోరుకున్నచోట తయారీ యూనిట్ స్థాపనకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఏపీని గ్లోబల్ టెక్నాలజీ, మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా తీర్చిదిద్దడానికి తాము చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నామన్నారు.

యాపిల్ సంస్థ కొత్త ఆవిష్కరణలపై దృష్టి సారించేందుకు తమవైపు నుంచి కావాల్సిన మద్దతు ఉంటుందన్నారు. ఇప్పటికే విశాఖపట్నంలో టీసీఎస్ సంస్థ తమ కార్యకలాపాలను నిర్వహించడానికి ఏర్పాట్లు చేసుకుంటున్న విషయాన్ని ఈ సంద్భంగా మంత్రి గుర్తు చేశారు. అంతేగాక ఏపీలో అత్యంత నైపుణ్యం కలిగిన వర్క్‌ఫోర్స్, అధునాతన సాంకేతిక పర్యావరణ వ్యవస్థ యాపిల్ సంస్థకు ప్రయోజనకరంగా ఉంటాయని మంత్రి వివరించారు.

అంతర్జాతీయ పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గణనీయమైన మద్దతును అందిస్తుందని తెలిపారు. దీనిలో భాగంగా పన్నుల రాయితీ, ప్రోత్సాహకాలతో పాటు గ్లోబల్ కంపెనీల కార్యకలాపాలను సులభతరం చేయడానికి రూపొందించిన విధానాలు అదనపు ఆకర్షణగా నిలుస్తాయని పేర్కొన్నారు. యాపిల్ గ్లోబల్ సప్లయ్ చైన్ మేనేజ్ మెంట్ లో వారికి ఉన్న విస్తృత అనుభవం, లాజిస్టిక్స్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటుకు ఏపీ చేస్తున్న కృషికి చక్కటి సమన్వయం ఉంటుందన్నారు వినూత్న సప్లయ్ చైన్ పరిష్కారాలపై దృష్టి పెట్టేందుకు ఏపీ వ్యూహాత్మకమైన ప్రాంతంగా పేర్కొన్నారు. తమ ప్రభుత్వ ప్రో-బిజినెస్ చర్యలు యాపిల్ వంటి ప్రపంచస్థాయి సంస్థలకు ప్రయోజనకరంగా ఉంటాయని చెప్పుకొచ్చారు. యాపిల్ పర్యావరణ లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్రంలో స్థిరమైన పద్ధతులను అమలు చేస్తున్నామన్నారు.

పునరుత్పాదక ఇంధనం, గ్రీన్ మ్యానుఫ్యాక్చరింగ్ కార్యక్రమాలకు ఆంధ్రప్రదేశ్ నిబద్ధతతో పనిచేస్తున్నందున యాపిల్ వంటి సంస్థలకు తమ ప్రభుత్వం భాగస్వామ్య అవకాశాన్ని కల్పిస్తుందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా మెరుగైన నైపుణ్యం కలిగిన టీమ్‌లకు నాయకత్వం వహిస్తున్న యాపిల్.. ఏపీలో స్థానిక ప్రతిభను అభివృద్ధి చేయడానికి తమ ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందన్నారు. రాష్ట్రంలో యాపిల్ భాగస్వామిగా స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణా కార్యక్రమాలను నిర్వహించేందుకు తమ వద్ద బలమైన విద్యాసంస్థలు అందుబాటులో ఉన్నాయని వివరించారు.

యాపిల్ సంస్థ కార్యకలాపాల కోసం నైపుణ్యం కలిగిన కార్మికులను అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ రంగంలో శరవేగంగా దూసుకుపోతున్న తమ రాష్ట్రం యాపిల్ సంస్థ ఆర్ అండ్ డీ (పరిశోధన, అభివృద్ధి) కేంద్రాన్ని నెలకొల్పేందుకు అనుకూలమైన ప్రాంతంగా పేర్కొన్నారు. ప్రధాన మార్కెట్లకు సులభతరమైన యాక్సెస్ కలిగిన ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు వ్యూహాత్మక ప్రదేశమని మంత్రి లోకేశ్ వివరించారు. తయారీ, పంపిణీలకు తమ వద్ద అనువైన ఎకోసిస్టమ్ ఉందన్నారు. లాజిస్టిక్స్, సప్లయ్ చైన్ నిర్వహణకు భరోసా నిస్తూ ఆధునిక నౌకాశ్రయాలు, రహదారి మార్గాలతో ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను ఏపీ కలిగి ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. తయారీ యూనిట్లకు అనుకూలమైన విధానాలు, పన్ను ప్రోత్సాహకాలతో ముందున్న ఏపీ.. విదేశీ పెట్టుబడులకు అవసరమైన ఫ్రేమ్‌వర్క్‌ను అందిస్తుందని తెలిపారు.

అన్నివిధాలా అనుకూలతలు ఉన్న ఏపీలో పెట్టుబడుల అవకాశాలను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు ఒకసారి రాష్ట్రంలో పర్యటించాల్సిందిగా ప్రియా బాలసుబ్రహ్మణ్యంను ఆహ్వానించారు. యాపిల్ సంస్థ గ్లోబల్ ప్రొక్యూర్‌మెంట్ స్ట్రాటజీలో భాగస్వామ్యం వహించడానికి ఏపీ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కేవలం ఆర్థిక వృద్ధిని సాధించడమేగాక సాంకేతిక పురోగతి, సమాజాభివృద్ధి లక్ష్యాల సాధనకు తమతో కలిసి దీర్ఘకాలిక భాగస్వామ్యం వహించాలని కోరుకుంటున్నామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. మంత్రి ప్రతిపాదన మేరకు ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేసే అంశాన్ని పరిశీలిస్తామని ప్రియా బాలసుబ్రహ్మణ్యం చెప్పారు.

ఇక ఈ సమావేశంలో మంత్రి వెంట ప్రతినిధి బృందం సభ్యులు కార్తికేయ మిశ్రా, సాయికాంత్ వర్మ ఉన్నారు.రాష్ట్రానికి పెట్టుబడులు రాబట్టేందుకు రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అమెరికా పర్యటన అవిశ్రాంతంగా కొనసాగుతోంది. తాజాగా శాన్ ఫ్రాన్సిస్కోలో అడోబ్ సీఈఓ శంతను నారాయణ్ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏపీలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రగతిశీల ప్రభుత్వం ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలతో ముందుకు సాగుతోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు పెట్టుబడులకు అన్నివిధాల అనుకూలమైన ప్రాంతమని వివరించారు.

శంతను నారాయణ్ మాట్లాడుతూ... అడోబ్ కంపెనీ ప్రస్తుతం డిజిటల్ మీడియా, క్లౌడ్ ఆధారిత సేవల్లో అగ్రగామిగా ఉంది. ఫోటోషాప్, అక్రోబాట్, ఇల్లస్ట్రేటర్ వంటి సాధనాలను మరింత అందుబాటులోకి తెచ్చాం. సృజనాత్మకత, డాక్యుమెంట్ ఉత్పాదకత, ఏఐ-పవర్డ్ ఇన్నోవేషన్స్ రంగంలో ఎప్పటికప్పుడు అప్డేటెడ్ వెర్షన్స్ ను అందుబాటులోకి తెస్తున్నాం. ఈ ఏడాది అక్టోబర్ నాటికి తమ సంస్థ ప్రపంచవ్యాప్తంగా రూ.17.95 లక్షల కోట్ల మార్కెట్ క్యాప్‌ను కలిగి ఉందని తెలిపారు.

మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... ఇన్నోవేషన్ అండ్ గ్రోత్ విజన్ తో అడోబ్ చేస్తున్న కృషి ఆంధ్రప్రదేశ్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ విజన్‌తో సరిపోతుందన్నారు. డిజిటల్ ఫ్లాట్ ఫాంల ద్వారా సృజనాత్మక, వ్యాపార సాధనాల్లో అడోబ్ సేవలు ప్రశంసనీయం అన్నారు. ఏపీలో ఇ-గవర్నెన్స్‌ని సమగ్రపర్చడం, గ్లోబల్ టెక్ హబ్‌గా మార్చడానికి సహకారం అందించాలని కోరారు. ఏఐ వినియోగం ద్వారా ప్రజలకు వేగవంతమైన, మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

డిజిటల్ విద్యా ప్లాట్‌ఫామ్‌లలో ఏఐ ఆధారిత పరిష్కారాలను ఏకీకృతం చేయడంలో అడోబ్ భాగస్వామ్యాన్ని కోరారు. ఏపీలో అడోబ్ ఆర్ అండ్ డీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. డిజిటల్ ఎడ్యుకేషన్ ను మెరుగుపర్చడంలో భాగంగా డిజిటల్ ఎడ్యుకేషన్ ప్లాట్‌ఫారమ్‌లను రాష్ట్రానికి తీసుకురావడానికి అడోబ్ తరపున సహకారం అంచాలని కోరారు. డాక్యుమెంట్ ప్రొడక్టివిటీ, ఏఐ పవర్డ్ టూల్స్‌లో అడోబ్ నైపుణ్యం తమకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.

డాక్యుమెంట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్, పబ్లిక్ సర్వీస్‌లను క్రమబద్ధీకరించడం, ప్రభుత్వ ప్రక్రియలను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి, స్మార్ట్ గవర్నెన్స్, ఏఐ-డ్రివెన్ సొల్యూషన్స్ అమలులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలసి పనిచేయాలని కోరారు. ప్రభుత్వం, పరిశ్రమల వినియోగానికి సంబంధించి క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి, ప్రభుత్వ కార్యకలాపాలు, పౌరసేవల్లో క్లౌడ్ ఇంటిగ్రేషన్ కు అడోబ్ భాగస్వామ్యం వహించే అంశాన్ని పరిశీలించాలన్నారు.

ప్రభుత్వ సేవలు, స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్‌ల్లో అడోబ్ ఏఐ ఆధారిత సేవలు, సృజనాత్మకత, డిజిటల్ అనుభవం ఆంధ్రప్రదేశ్ కు ఉపయోగపడతాయని తెలిపారు. పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు, స్టార్టప్‌లకు అడోబ్ సృజనాత్మక సాధనాలు ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికి దోహదపడతాయన్నారు. దీనికోసం ఏపీ ప్రభుత్వంతో కలసి పనిచేయాలని లోకేశ్ కోరారు. మంత్రి చేసిన ప్రతిపాదనలపై శంతన్ నారాయణ్ స్పందిస్తూ... కంపెనీలోని సహచరులతో చర్చించి ఏపీలో పెట్టుబడులు పెట్టే అంశాన్ని పరిశీలిస్తామని చెప్పారు.

# డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ఏపీని అభివృద్ధి

నిర్వహించిన "రోజ్ గార్ మేళా" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బండి సంజయ్ ఈ సందర్భంగా తన చేతుల మీదుగా 110 మందికి ప్రభుత్వ ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎంపీ భరత్, స్థానిక మేయర్ హరి వెంకట కుమారి , ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ ఏపీలో అనేక ప్రసిద్ధ ఆలయాలు, పర్యాటక ప్రదేశాలున్నందున పర్యాటక రంగంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు, ఎన్ని విమర్శలొచ్చినా లెక్క చేయకుండా అనుకున్న లక్ష్యాన్ని అధిగమించేలా అహర్నిశలు పనిచేస్తున్న మహనీయుడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ అని కొనియాడారు. మోదీ కృషి ఫలితంగా ఆర్థిక ప్రగతిలో భారత్ 5వ స్థానానికి చేరుకుందన్నారు. 2028 నాటికి భారత్ మూడో స్థానానికి చేరుకోవడం తథ్యమన్నారు. మోదీ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు 10 లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయబోతోందని, ఇప్పటికే దాదాపు 8 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. మోదీ ఆలోచనల మేరకు, వారి కృషి వల్ల అనేక మంది యువతకు ఉద్యోగాలు కల్పించాలనే ధృఢ సంకల్పంలో భాగంగా ఈరోజు దేశవ్యాప్తంగా 51 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగా వైజాగ్ లో జరిగే ఈ కార్యక్రమానికి హాజరుకావడం ఆనందంగా ఉందన్నారు. దేశవ్యాప్తంగా 10 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని మోదీ ప్రకటించారన్నారు. ఇచ్చిన మాట మేరకు ఇప్పటి వరకు 8 లక్షల మందికి అపాయిట్ మెంట్ లెటర్లు ఇచ్చామన్నారు బండి .పైరవీలకు తావు లేదని, . నోటిఫికేషన్ల పేరుతో జాప్యం చేయడం లేదని అంటూ. అవినీతి ఆరోపణలు లేకుండా నిర్ణీత గడువులోగా రిక్రూట్ మెంట్ నిర్వహించి పరీక్షల ప్రక్రియను పూర్తి చేసి నియామక పత్రాలు అందజేస్తున్నామన్నారు.. ఏ విభాగంలోనైనా ఖాళీలుంటే ఆ రంగంపై తీవ్ర ప్రభావం చూపుతుందని అంటూ ఆ పరిస్థితి రాకూడదనే వెంటవెంటనే భర్తీ చేస్తున్నామన్నారు. మోదీ ప్రధాని కాకముందు ప్రపంచ ఆర్థిక ప్రగతిలో మనదేశం 11వ స్థానంలో ఉండేదని గుర్తు చేశారు.. మోదీ అద్భుతమైన పాలనా దక్షతవల్ల ఇయాళ 5వ స్థానంలోకి అడుగుపెట్టామన్నారు.. మరో 4 ఏళ్లలో అంటే 2028 నాటికి ఆర్థిక ప్రగతిలో భారత్ మూడో స్థానానికి చేరుకుని అమెరికా, చైనాతో పోటీ పడతామని ధీమా వ్యక్తం చేశారు."ఆత్మనిర్భర భారత్" అంటే మన దేశం అన్ని రంగాల్లో స్వయం సమృద్ధి సాధించడమే కాకుండా ప్రతి ఒక్కరూ తమ కాళ్లపై తాము నిలబడటమే. కరోనాతో ప్రపంచమంతా వణికిపోయింది.అమెరికా వంటి అగ్రదేశం కూడా ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది. అక్కడి ప్రజలు ఆర్థికంగా చితికిపోయారు. కానీ మోదీ దూరదృష్టితో ప్రకటించిన ఆత్మనిర్భర భారత్ ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేసింది. ఏ వర్గాలైతే ఉద్యోగాల కోసం అర్రులు చాచాయో%ొ% ఆ వర్గాలు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని స్టాండప్ ఇండియా ఏర్పాటు చేశారు. స్టార్టప్ ఇండియా, మేక్ ఇండియా పేరుతో వ్యవసాయం, ఐటీ, పరిశ్రమలు, ఈ కామర్స్, ఎంఎస్ఎంఈ, సాంప్రదాయ ఇంధన, సేవా రంగాల్లో అగ్ర దేశాలతో పోటీ పడేలా దూసుకుపోతున్నమన్నారు.మోదీ రి విజన్ వల్ల వ్యవసాయ ఉత్పత్తి గణనీయంగా పెరిగిందన్నారు. మన దేశ జనాభాకు సరిపడ వడ్లు పండించడంతోపాటు విదేశాలకు బియ్యం ఎగుమతి చేసే స్థాయిలో ఉన్నామన్నారు కేంద్ర మంత్రి . ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణగా మారిందని, ఒకప్పుడు చక్కెర దిగుమతి చేసుకునే స్థాయి నుండి ఎగుమతి చేసుకునే వరకు వెళ్లినామని తెలిపారు. .గతంలో జన్ ధన్ ఖాతాలను ప్రారంభిస్తే%ొ%చదువురాని వాళ్లతో బ్యాంకు అకౌంట్లు ప్రారంభిస్తే ప్రయోజనం ఏముందని హేళన చేశారన్నారు బండి సంజయ్. కానీ సంక్షేమ పథకాల లబ్ది నేరుగా వారికే ఆ ఖాతాలో ద్వారానే అందుతున్నాయన్నారు.పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వడమే కాకుండా దాదాపు రూ.13,500 కోట్లు కేంద్రం ఇప్పటి వరకు మంజూరు చేసిందని బండి సంజయ్ చెప్పారు. అమరావతి డెవలప్ మెంట్ కోసం రూ.15000 కోట్లు ఇవ్వబోతున్నామని అన్నారు. ఇప్పటికే 3 వేల కోట్లు విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు..కేంద్ర భాగస్వామ్యంతో అమరావతి ఔటర్ రింగ్ రోడ్డును ఏర్పాటు చేసుకోబోతున్నమన్నారు. . భూసేకరణ అయ్యే ఖర్చులో కేంద్ర రాష్ట్రాలు సగం సగం భరించాలని చెప్పారు%ొ% కానీ రాష్ట్ర పరిస్థితి దృష్ట్యా పూర్తిగా కేంద్రమే భరిస్తుందన్నారు. కొత్తగా రూపు దిద్దుకుంటున్న విశాఖపట్నం రాయపూర్ ఎక్స్ ప్రెస్ హైవేతే వైజాగ్ రూపరేఖలే మారతాయన్నారు. విశాఖపట్నం కేంద్రంగా సౌత్ కోస్టల్ రైల్వే జోన్ ఏర్పాటు చేసుకోవడంతోపాటు దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న భద్రాచలం -కొవ్వూరు, కాళహస్తి-నడికుడి, కోటిపల్లి-నర్సాపురం, రాయదుర్గం- రాయచూర్ రైల్వే ప్రాజెక్టులకు కేంద్రం నిధులిస్తోందని చెప్పారు.విమానయాన రంగం విషయానికొస్తే. ఆ శాఖ మంత్రి ఉత్తరాంధ్రకు చెందిన వ్యక్తే కావడంవతో . భారీ ఎత్తున విమానాశ్రయాల అభివృద్ధికి క్రుషి చేస్తున్నారని చెప్పారు.. తిరుపతి, వైజాగ్, విజయవాడ విమానాశ్రయాలను అంతర్జాతీయ విమానాశ్రయాలుగా అభివృద్ధి చేసే పనిలో ఉన్నారన్నారు.. ఉత్తరాంధ్రలోని విజయనగరం జిల్లాలోని భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణానికి అనుమతి లభించిందని అంటూ, . విమానాశ్రయాల్లో మౌలిక వసతుల కోసమే వెయ్యి కోట్లకుపైగా ఖర్చు చేసినామన్నారు.. స్మార్ట్ సిటీ పథకం కింద విశాఖపట్నం, తిరుపతి, కాకినాడ, అమరావతి నగరాల అభివృద్ధి కోసం దాదాపు 8 వేల కోట్ల రూపాయలకుపైగా నిధులు మంజూరు చేసిందని చెప్పారు. మొన్నటి కేబినెట్ లోనే మొన్ననే అమరావతి మీదుగా రైల్వే లైన్ నిర్మాణానికి 2వేల 200 కోట్ల నిధులు కేటాయించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

ఫోన్‌ట్యాపింగ్, మాదకద్రవ్యాల వ్యవహారాలలో తనపై నిరాధార ఆరోపణలు చేశారని , దీనిపై కేంద్రమంత్రి బండి సంజయ్ . వారంలోపు క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవని కెటిఆర్ ఆయనకు లీగల్ నోటీస్ పంపారు.. దీనిపై బండి స్పందిస్తూ, నిత్యం అబద్దాలు చెప్పే వాళ్లు ఇచ్చే నోటీసులకు విలువ ఏముంటుందని అన్నారు. విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, లీగల్ నోటీసుల్లో కేటీఆర్ చేసిన ఆరోపణలన్నీ నిరాధారమైనవి, అవాస్తవమని పేర్కొన్నారు. దురుద్దేశపూర్వకంగానే తనకు లీగల్ నోటీసులు ఇచ్చారని తెలిపారు. తనపై కెటిఆర్ చేసిన వ్యాఖ్యలపై తాను కూడా త్వరలోనే ఆయనకు నోటీస్ పంపుతానని అన్నారు..బీఆర్ఎస్ పార్టీ లో కేటీఆర్, హరీశ్ రావు మధ్య పంచాయతీ నడుస్తోందంటూ సంచలన ఆరోపణలు చేశారు బండి సంజయ్. ఇక రాష్ట్రంలో ఆర్.కే.హెచ్ (రేవంత్, కేటీఆర్, హరీష్‌రావు) ప్రభుత్వం నడుస్తోందని కామెంట్ చేశారు. బిఆర్ ఎస్ ను రేవంత్ రెడ్డి కాపాడుతున్నారంటూ ఆరోపించారు.. రెండు పార్టీలు కూడబలుక్కుని ఆందోళలను అంటూ సంక్షేమ పథకాలను అటకెక్కిస్తున్నారంటూ ఫైర్ అయ్యారు.దకేటీఆర్ బావమరిది రాజ్ పాకాల మందు దందాలో దొరికితే బీఆర్ఎస్ నేతలు ధర్నాలు చేయడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పు చేసింది కాక.. ఆ తప్పును కప్పిపుచ్చుకునేందుకు దొంగ నాటకాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. అసలు కేసీఆర్ లేకపోతే.. కేటీఆర్ ను ఎవరూ పట్టించుకోరని అన్నారు. తాము మూసీ ప్రక్షాళనకు వ్యతిరేకం కాదని.. పేదలను ఇబ్బందులకు గురి చేస్తే మాత్రం ఊరుకోబోమని వార్నింగ్ ఇచ్చారు బండి సంజయ్. పేదలు జోలికి వస్తే ఊరుకోబోమని కాంగ్రెస్ సర్కార్ ను హెచ్చరించారు.

## నేను ఫుట్‌బాల్ ప్లేయర్‌ను...
# గేమ్ ప్లాన్ తెలుసు

లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలో ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. నవంబర్ 1వ తేదీన మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు ప్రకటించారు.మొదట బాపూఘాట్ నుంచి పనులను ప్రారంభిస్తామన్నారు. నవంబర్ లోపు టెండర్లు పిలుస్తామని, మూసీ పునరుజ్జీవంపై ప్రతిపక్షాలు బురద జల్లుతున్నాయని, వారితో చర్చలకు సిద్ధమని స్పష్టం చేశారు. దీనికి సంబంధించి త్వరలో అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. మూసీ పునరుజ్జీవంపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే బీఆర్ఎస్ నేతలు చెప్పవచ్చని సూచించారు. తనను కలవడానికి అభ్యంతరమైతే మంత్రులు, అధికారులను కలిసి చెప్పాలన్నారు.

బాపూ ఘాట్ నుంచి వెనక్కి 21 కిలోమీటర్లు అభివృద్ధి చేసి, మల్లన్న సాగర్ నుంచి నీటిని తరలిస్తామని వెల్లడించారు. ఈ నీటి తరలింపునకు నవంబర్‌లో టెండర్లు పిలుస్తామన్నారు. మూసీ పునరుజ్జీవంపై తాను కావాలనే చర్చకు తెరలేపానని, ప్రజలకు అవగాహన కలిగిందన్నారు. మూసీ పునరుజ్జీవంతో పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కులగణనలో తెలంగాణ ఒక మోడల్ : డిప్యూటీ సీఎం భట్టి

ఎమ్మెల్సీ కోదండరాం, ప్రొఫెసర్ సింహాద్రి, సామాజిక విశ్లేషకుడు పాశం యాదగిరి, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.కాంగ్రెస్, బీజేపీ మధ్య క్విడ్ ప్రోకో ఉందన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ . మంత్రి పొంగులేటిపై ఈడీ దాడులు చేసి నెల రోజులు కావస్తోందని, ఈడీ దాడులపై బీజేపీ, కాంగ్రెస్ నుంచి ఒక్క మాట కూడా ఎందుకు లేదని ప్రశ్నించారు. భారీగా డబ్బు దొరికినట్లు మీడియాలో వార్తలు వచ్చినా కేసు నమోదు చేయలేదని విమర్శించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.. దాడులు ముగిసిన వెంటనే హైదరాబాద్‌లో అదానీతో మంత్రి పొంగులేటి రహస్యంగా సమావేశమయ్యారని, బీజేపీ, కాంగ్రెస్ మధ్య క్విడ్ ప్రోకో కాక మరేమిటని కేటీఆర్ నిలదీశారు.

ఈ ప్రభుత్వానికి "అక్రమ కేసులపై ఉన్న మోజు %-% ఆరోగ్య శాఖపై లేకపాయే.. అడ్డగోలు సంపాదన పై మోజు-పెద్దాసుపత్రుల ఆలన పాలనపై లేకపాయే.., కుటిల రాజకీయాలపై ఉన్న మోజు %-% రోగుల కష్టాలపై లేకపాయే..బీ ముళ్ల కంచెలపై ఉన్న మోజు- ఆసుపత్రుల్లో మందుల కొరతపై లేకపాయే.., పోలీసు ఉద్యోగాలు ఊడపీకడంపై ఉన్న మోజు %-% ఆసుపత్రుల్లో సిబ్బంది కొరతపై లేకపాయే.., గుండె పట్టేస్తుంది ఆయాసంగా ఉందనివస్తే పక్కనున్న ప్రయివేట్ ఆసుపత్రికి పొమ్మన్నట్టే%ొ% పైసలే ప్రామాణికమైన మీ పైసల పాలనలో అన్ని రంగాల్లో అవేదనలు, అవస్థలు, అన్యాయాలే" అంటూ కేటీఆర్ ఎక్స్ వేదికగా విమర్శలు చేశారు.

## మద్యం ఎంఆర్‌పీ ఉల్లంఘిస్తే రూ.5లక్షల జరిమానా : సీఎం చంద్రబాబు

చంద్రబాబు నాయుడు అధికారులకు స్పష్టం చేశారు. తొలుత ఎక్సైజ్ అధికారులు కొత్త మద్యం పాలసీ అమలును సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా సీఎం జోక్యం చేసుకుంటూ బెల్టు షాపుల ఏర్పాటుపై ఆరా తీశారు. మద్యం వ్యాపారులు బెల్టు షాపులకు మద్యం సరఫరా చేస్తే తొలిసారి రూ.5 లక్షల జరిమానా విధించాలన్నారు.

రెండోసారి కూడా ఇందుకు పాల్పడితే లైసెన్స్ రద్దుకు ఆదేశాలు ఇచ్చారు. మద్యం షాపుల్లో సీసీ కెమెరాలు, ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలని, వీటి పర్యవేక్షణకు రాష్ట్రస్థాయిలో మానిటరింగ్ వ్యవస్థను నెలకొలపాలన్నారు. రాష్ట్రంలో బెల్టు షాపులకు అనుమతి లేదని సీఎం స్పష్టం చేశారు.ఇతర ప్రాంతాల నుంచి సుంకం చెల్లించకుండా వచ్చే మద్యం, అక్రమ మద్యం విషయాల్లో అధికారులు కఠిన వైఖరి అవలంభించాలని పేర్కొన్నారు. మద్యం షాపుల వద్ద రేట్ల పట్టిక ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. అవకతవకలకు ఆస్కారం లేకుండా తరుచూ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ అక్రమ నిల్వలపై దాడులు చేయాలన్నారు.

**అక్రమాలకు అధికారులదే బాధ్యత..**

ఉచిత ఇసుకలో అక్రమాలు చోటు చేసుకుంటే అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఇసుక లభ్యత పెంచడంతో పాటు అన్ని రీచ్‌ల నుంచి సులభంగా తీసుకెళ్లేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పొరుగు రాష్ట్రాలకు ఒక్క లారీ కూడా తరలి వెళ్లేందుకు వీల్లేదని స్పష్టం చేశారు. మద్యం, ఇసుక విధానాల్లో ప్రభుత్వం స్పష్టమైన విధానంతో ఉందని సీఎం తెలిపారు. దీనిని క్షేత్రస్థాయి వరకు సక్రమంగా అమలు జరిగేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని చెప్పారు.

## విద్యుత్ ఛార్జీల పెంపును ఈఆర్సీ తిరస్కరించింది... సంబరాలు చేయండి: కేటీఆర్

ప్రజల గొంతుకను వినిపించిన ఈ సందర్భం చారిత్రాత్మ కమన్నారు. విద్యుత్ ఛార్జీలను అడ్డగోలుగా పెంచి ప్రజలపై భారం వేయాలని ప్రభుత్వం చూసిందని, ప్రధాన ప్రతిపక్షంగా మనం అడ్డుకున్నామన్నారు. ప్రజాభిప్రాయ సేకరణతో ఈఆర్సీని ఒప్పించినట్లు కేటీఆర్ తెలిపారు. ప్రజలపై భారీ విద్యుత్ భారం మోపకుండా ప్రజల పక్షాన నిలిచిన ఈఆర్సీకి కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు.



**మహబూబాబాద్ జిల్లా... తొర్రుర్ డిఎస్పీ గా బాధ్యతలు స్వీకరించి మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన డిఎస్పీ టీ. కృష్ణ కిషోర్.**

## కొత్తగూడెం మెడికల్ కాలేజీలో ఏసీబీ దాడిలు



ఏసీబీకి చిక్కిన మెడికల్ కళాశాల ఏవో ఖలీలుల్ల జూనియర్ అసిస్టెంట్ సుధాకర్ ...రూ. 3 లక్షలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ డిఎస్పి వై.రమేష్

## ఢిల్లీలో భారీగా డ్రగ్స్ పట్టివేత..

**95 కిలోల డ్రగ్స్ స్వాధీనం. నలుగురు అరెస్ట్**

**నార్కోటిక్ బ్యూరో, ఢిల్లీ పోలీసుల సంయుక్త దాడులు**

**తిహార్ జైలు వార్డెన్‌తో కలిసి డ్రగ్స్ దందా**

**ముంబైలోని ఓ ఫార్మా కంపెనీలో డ్రగ్స్ తయారీ**

**భారత్‌తో పాటు విదేశాలకు డ్రగ్స్ సరఫరా**

## సబ్ రిజిస్ట్రార్ జ్యోతి అరెస్ట్..

సికింద్రాబాద్ సబ్ రిజిస్ట్రార్ జ్యోతిని జీడిమెట్ల పోలీసులు అరెస్టు చేశారు. నకిలీ పత్రాలతో ల్యాండ్ రిజిస్ట్రేషన్ కోసం సహకరించిన జ్యోతిని పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టారు. మేడ్చల్ కోర్టు సబ్ రిజిస్ట్రార్ జ్యోతికి 14 రోజులు పాటు రిమాండ్ విధించింది. సుభాష్ నగర్‌లో 200 గజాల స్థలాన్ని నకిలీ పత్రాలతో పద్మాజా రెడ్డి అనే మహిళ కబ్జా చేసింది.

కాగా, అప్పట్లో కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేసిన జ్యోతి ల్యాండ్ రిజిస్ట్రేషన్ కోసం పద్మజా రెడ్డికి సహకరించింది. పోలీసులు ఇటీవల పద్మజా రెడ్డిని అరెస్ట్ చేయగా తాజాగా ఈ కేసులో సికింద్రాబాద్ సబ్ రిజిస్ట్రార్ జ్యోతిని సైతం అరెస్ట్ చేశారు.

## తెలంగాణ పోలీస్ సిబ్బందికి సరెండర్ లీవ్‌లు బడ్జెట్ విడుదల..

రూ.182.48 కోట్లు మంజూరు చేసిన తెలంగాణ సర్కార్.
నిధులు విడుదల చేస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు.
బడ్జెట్ నిధులు విడుదల చేయడంపై పోలీస్ అధికారుల సంఘాల హర్షం.

## ములుగు జిల్లాలో రెచ్చి పోతున్న ఇసుక మాఫియా...

ఒక్కో లారీలో 10 నుండి 20 టన్నుల ఇసుక అదనంగా తరలిపోతున్న tgmdc అధికారులు చర్యలు శూన్యం..వాజేడు మండలం భీమవరం ఇసుక క్వారీ నుండి నాలుగు way bill లేకుండా దొరికిన ఆ ఇసుక క్వారి పైన చట్ట ప్రకారం చర్యలు శూన్యం... భిమవరం ఇసుక క్వారీలో అదనపు బకెట్ల పేరుతో ఒక్కో లారీ పైన అదనంగా 7500 అక్రమ వసూళ్లు...అక్రమ దందాకు Tgmdc సిబ్బంది సహకారం..ఫలితంగా రోజుకు వేల రూపాయల మామూళ్లు. .Tgmdc సిబ్బంది సహకారంతో xtra బుకెట్ల మరియు zero ఇసుక దందా తో రెచ్చి పోతున్న భీమవరం ఇసుక క్వారీ rasing కాంట్రాక్టర్లు..

# 25 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ ఓ సి అందజేత



**కూకట్పల్లి (మన వెలుగు) అక్టోబర్ 29 :**శేరిలింగంపల్లి నియోజక వర్గం కూకట్పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లో నివాసం ఉంటున్న పోల మనస్విని తండ్రి శంకర్ వయస్సు 20 సంవత్సరాలు, తకాయసు ఆర్థరైటిస్ తో బాధపడుతూ నిమ్స్ హాస్పిటల్ లో చేరడం జరిగింది. వారి తండ్రి శంకర్ కూకట్పల్లి లోని జీవిరావు కార్యాలయం లో సంప్రదించగా శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిది కి అప్లై చేయడం జరిగింది..వారికి 2,50,000 రూపాయల ఎల్ ఓ సి మంజూరు అయ్యింది. ఆ ఎల్ ఓ సి లెటర్ ను శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్, గొట్టుముక్కల వెంకటేశ్వర రావు చేతుల మీదుగా మనస్విని తల్లిదండ్రులు శకుంతల, శంకర్ కు అందజేయడం జరిగింది.

## జిల్లా గ్రంధాలయ చైర్మన్ కు ఘన సన్మానం

### శాలువా పూలమాలలో ఘనంగా సత్కారం



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు ) అక్టోబర్ 29 :**గ్రంథాలయ చైర్మన్గా నూతనంగా నియమింపబడిన అంజుమ్ అలీని మంగళవారం ఘనంగా సన్మానించారు. భైంసా లో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఆయనను శాలువా పూలమాలతో సత్కరించి, తదనుగుణంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు హైమద్, దేవేందర్, అల్మాస్, విజయ్ తదితరులు ఉన్నారు. అంజుమ్ అలీ కొత్త బాధ్యతలను చేపట్టడంపై వారు హర్షం వ్యక్తం చేశారు మరియు ఆయన కు అభినందనలు తెలిపారు. అంజుమ్ అలీ విధులు చేపట్టి, గ్రామాల లోని ప్రజల కోసం చక్కటి సేవలందించాలని సర్వులు ఆశించారు.

## పారదర్శకమైన పాలన అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ పునాదిరాయి

### - ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి




**వనపర్తి ప్రతినిధి (మన వెలుగు) అక్టోబర్ 29 :** పారదర్శకమైన పాలన ప్రజాభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ పునాదిరాయని వనపర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్రంలోని దీగ్రస్ నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మాణిక్ రావు ఠాక్రే భారీ మెజార్టీతో విజయం సాధించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడిమేగా రెడ్డి జోరుగా ప్రచారం కొనసాగించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తూ పనిచేసే నాయకులకు ఓటు వేసి గెలిపించాలని నియోజకవర్గ ప్రజలను కోరినట్లు తెలిపారు. పార్టీ తనపై విశ్వాసం ఉంచి దిగ్రస్ నియోజకవర్గానికి ఎన్నికల సమన్వయకర్తగా తనను నియమించిందని తనపై ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేసే ఎమ్మెల్యేను గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల నామినేషన్ పురస్కరించుకొని మంగళవారం దీగ్రస్ నియోజకవర్గం ధార్వా తాసిల్దార్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాణిక్ రావు ఠాక్రే వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి సమక్షంలో నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎంతో నమ్మకంతో తమను దీగ్రస్ నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించిందని మాణిక్ రావుఠాక్రే ను భారీ మెజారిటీతో గెలిపించేందుకు తాము అన్ని విధాలుగా కృషి చేస్తామని పేర్కొన్నారు.

## ఆలయానికి విరాళం ఇచ్చిన ఆంధ్ర భక్తుడు

### అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే అని

### నిరూపించుకుంటున్నాడు అమ్మవారి భక్తుడు






**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) అక్టోబర్ 29 :**బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి కి ఓ భక్తుడు మొక్కుల రూపంలో 11 లక్షల రూపాయల ఎస్బిఐ చెక్కును దేవస్థానం కార్యనిర్వణాధికారి. విజయ రామారావుకు అందజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనకాపల్లి కి చెందిన ప్రముఖ దాత శ్రీ విజయ సరస్వతీ దాసు కుటుంబంతో సహా వచ్చి అమ్మవారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం అమ్మవారి అనుగ్రహంతో విద్యా,వ్యాపారం, ఆయువు ఆరోగ్యం అన్ని కలిసి వస్తున్నాయని భక్తుడు తెలిపారు. విజయ సరస్వతి దాసు గత కొన్ని సంవత్సరాల నుంచి ఏదో రూపకంగా వస్తురూపేనా ధన రూపేనా గతంలో బంగారం వెండి ఇతర వస్తువులు ఇచ్చేవారిని, అదేవిధంగా వసంత పంచమి పండగ రోజు సమయంలో ఆలయానికి పూల అలంకరణ లాంటివి చేయిస్తూ అమ్మవారికి మొక్కులు సమర్పించు కునే వారన్నారు ఆలయ ఈవో విజయరామారావు. చెక్కును ఎస్బిఐ బ్యాంకులో శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానం పేరుమీద జమ చేసినట్లు తెలిపారు.

# గోపులాపూర్ వైన్స్ దోపిడీకి అధికారుల అండదండలు





### - నిర్లక్ష్యంలో ఆబ్కారీ అధికారులు
### - జిల్లా కలెక్టర్ ఆదేశాలు బే ఖాతర్
### - మంగళవారం కూడా యధావిధిగా దోపిడీ తో అమ్మకాలు

**బుగ్గారం / జగిత్యాల ( మన వెలుగు ) అక్టోబర్ 29 :**జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం గోపులలాపూర్ లోని శ్రీ లక్ష్మీ నరసింహ వైన్స్ లో జరుగుతున్న దోపిడీకి అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని, జిల్లా కలెక్టర్ ఆదేశాలను సైతం బే ఖాతరు చేస్తున్నారని తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు, బుగ్గారం మండల అభివృద్ధి కమిటి కన్వీనర్ చుక్క గంగారెడ్డి ఆరోపించారు. మంగళవారం ఆయన విలేఖ రులతో మాట్లాడుతూ.. జగిత్యాల జిల్లా కలెక్టర్ కు సోమవారం జరిగిన ప్రజావాణిలో పిర్యాదు చేయగా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత ఎక్సైజ్ అధికారులకు జిల్లా కలెక్టర్ ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేశారన్నారు. కానీ ఎక్సైజ్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఎలాంటి చర్యలు చేపట్టక పోవడంతో మంగళవారం కూడా గోపులాపూర్ వైన్స్ లో యధావిధిగా అధిక ధరలకు మద్యం విక్రయాలు నిర్వహిస్తున్నారని చుక్క గంగారెడ్డి విలేఖరులతో ఆరోపించారు. ఎక్సైజ్ అధికారి రాజమౌళి దృష్టికి తీసుకెళ్ళి నిన్నటి పిర్యాదు పై చర్యలు ఏమి చేపట్టారని అడుగగా సరైన సమాధానం చెప్ప లేదన్నారు. ఈ రోజు కూడా యధావిధిగా అధిక ధరలకు మద్యం విక్రయాలు జరుగుతున్నాయని వివరించగా వారి సిబ్బందిని పంపిస్తానని తెలిపారని చుక్క గంగారెడ్డి పేర్కొన్నారు. ఏది ఏమైనా జిల్లా కలెక్టర్ ఆదేశాలు అమలు చేసి, పిర్యాదు ప్రకారం వైన్స్ ను సీజ్ చేసి, చట్ట పరంగా క్రిమినల్ చర్యలు తీసుకుంటారో.... లేక ఆమ్యామ్యాలకు ఆశపడి ఎలాంటి చర్యలు లేకుండా గాలికి వదిలేస్తారో..... కాస్త వేచి చూడాల్సిందే.

# కుటుంబ పార్టీ జరిగి ఉంటే డ్రగ్స్ టెస్ట్ లో పాజిటివ్ ఎందుకు వస్తుంది

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**కూకట్పల్లి (మన వెలుగు) అక్టోబర్ 29 :** కాంగ్రెస్ ప్రభుత్వం డ్రగ్స్ ని నియంత్రిస్తుంది.. డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే భాద్యత ప్రజా ప్రభుత్వానిది టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం జన్వాడ ఫామ్ హౌస్ రెయిడ్ పై మాజీ ఐటీశాఖ మంత్రి కెటిఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న టీపీసీసీ అధికార ప్రతినిధులు డా. సత్యం శ్రీరంగం, లింగం యాదవ్, గజ్జి భాస్కర్. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కెటిఆర్ మీ ఎమ్మెల్యేలేమో జన్వాడ ఫార్మ్ హౌస్ లో దీపావళి పండుగ జరిగితే రెయిడ్ చేసారని ధర్నా చేసారు. మీరేమో గృహ ప్రవేశం జరిగిందన్నారు. ఈ రెండింటిలో ఏది నిజం అని ప్రశ్నించారు. ఫ్యామిలీ పార్టీలో కేసినో కాయిన్స్ ఉండొచ్చా, డ్రగ్స్ వాడొచ్చా అని ప్రశ్నించారు. గతంలో ఇదే డ్రగ్స్ ఆరోపణ మీద ఈ రాష్ట్రాన్ని, ఈ హైదరాబాద్ నగరాన్ని డ్రగ్స్ మాఫియా పట్టి పీడిస్తోందని డ్రగ్స్ మాఫియాతో కుమ్మక్కై అప్పుడొక విచారణ కమిటీ వేసి అనేక మంది సినీ తారల్ని, సినిమా హీరోలని బెదిరించి ఆ కమిటీ రిపోర్ట్స్ రాకుండా చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. కుటుంబ పార్టీ జరిగి ఉంటే డ్రగ్స్ టెస్ట్ లో పాజిటివ్ ఎందుకు వస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం డ్రగ్స్ ని నియంత్రిస్తుంటే కెటిఆర్ అండ్ టీం దారుణాలకు పాల్పడుతుందని ఆరోపించారు. తెలంగాణను డ్రగ్స్ స్టేట్ గా చేసేందుకు బిఆర్ఎస్ కుట్ర పన్నిందని ఆరోపించారు. ఫార్మ్ హౌస్ రెయిడ్ లో దొరికిన కెటిఆర్ బావమరిదిని, ఇతర వ్యక్తులను ఎంక్వయిరీ చేయాలనీ కోరారు. తాగి దొరికిన కేసులో బుకాయించి మాట్లాడితే తప్పుఒప్పయిపోతుంది అంటే పొరపాటని అన్నారు. కెటిఆర్ ఫార్మ్ హౌస్ లో అసాంఘిక కార్యక్రమాలు జరగడం చూసి



తెలంగాణ సమాజం సిగ్గుపడుతోందని అన్నారు. నిన్న కూకట్ పల్లి ఎమ్మెల్యేగారు పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేసి ఎన్నికలకు సిద్ధం కండి అన్నారు. ఆ మాట అనే నైతికత మీకుందా ఆ మాట మీ నోట ఎలా వచ్చింది గతంలో ఒక పార్టీలో గెలిచి ఇంకో పార్టీలోకి వెళ్ళినపుడు మీరు రాజీనామా చేసారా అని ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో ఎమ్మెల్యేల్ని పార్టీలు మార్పించిన ఘనత మీది కాదా అని అన్నారు.

# పేద విద్యార్థుల పట్ల అహంకార మాటాలా

### - అస్వస్థతకు గురైతే అస్తమా అనడం అవివేకమే
### - కాంగ్రెస్ పాలనలో పేద విద్యార్థులపై చిన్నచూపు
### - గడ్డిమందు కొట్టిన చోట విద్యార్థులో పనిచేయించిండ్లు
### - చులకనగా మాట్లాడిన మంత్రి విద్యార్థులకు క్షమాపణ చెప్పాలే
### - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**పెద్దపల్లి ( మన వెలుగు ) అక్టోబర్ 29 :** అధికారంలోకి రాగానే మంథని ఎమ్మెల్యే అహంకార పూరితంగా మాట్లాడుతున్నాడని, ముత్తారం మండ లంలోని కస్తూర్బా పాఠశాలల్లో విద్యార్థులు అస్వస్థతకు గురైతే పూర్తి వివరాలు తెలుసుకోకుండా మాట్లాడిన తీరే ఇందుకు నిదర్శనమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఎద్దేవా చేశారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించిన ఆయన జరిగిన సంఘ టనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్తూర్బా గురుకుల పాఠశాల ఆవరణలో రెండు మూడు రోజుల క్రిందటే పరిశుభ్రత కోసం గడ్డి మందు కొట్టించారని, అయితే విద్యార్థులకు పనిష్మెంట్ పేరుతో గడ్డి తొలగించే పని అప్పగించడంతో అస్వస్థతకు గురైనట్లు తమకు పూర్తి సమాచారం అందిందన్నారు. అయితే విద్యార్థులు అస్వస్థతకు గురైతే పరామర్శించిన మంథని ఎమ్మెల్యే శితాకాలం కావడంతో చలి ప్రభావంతో విద్యార్థులు అస్వస్థతగా గురయ్యారని, అస్తమా కారణమనే రీతిలో మాట్లాడారని, మంత్రిగా ఆయన మాట్లాడిన తీరు అవివేకానికి నిదర్శనమని అన్నారు. చలికాలంలో ఒక్కరో ఇద్దరో విద్యార్థులకు అస్తమా ఉంటే అస్వస్థతకు గురవుతారే కానీ పదుల సంఖ్యలో ఒకేసారి అస్వస్తతకు ఎలా గురవుతారనే విషయాన్ని ఆలోచన చేయకుండా




మాట్లాడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని గురుకులాల పనితీరు అధ్వాన్నంగా మారిపోయిందని, అక్కడక్కడా ఇలాంటి సంఘటనలే జరుగుతున్నాయని వాపోయారు. గురుకుల పాఠశాలల చదువుతున్న పేద విద్యార్థుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని అర్థం అవుతున్నారు. అలాగే ఉపాధ్యా యులు సైతం విద్యార్థులను పనిష్మెంట్ పేరుతో ఇబ్బందికి గురి చేయడం సరికాదన్నారు. ఈ విషయంలో విద్యార్థుల పట్ల చులకనగా మాట్లాడిన మంత్రి విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

# భారత రాజ్యాంగంలో ఆడ మగ సమానమే అయితే మహిళా స్థానంలో పురుషుని పెత్తనం ఏంటి






### ప్రభుత్వ ఉద్యోగిని కొట్టే అధికారం ఎవరిచ్చారు

### మున్సిపల్ ఉద్యోగిని కొట్టిన మాజి జెడ్పిటిసి విశ్వేశ్వర్ పై కేసునమోదు

**వనపర్తి జిల్లా ప్రతినిధి (మన వెలుగు) అక్టోబర్ 29:** ప్రభుత్వ ఉద్యోగులపైన చేయి చేసుకునే హక్కు ఎవరికి లేదని కొత్తకోట మున్సిపల్ 13వ అధికారి ఎన్. జయరామ్ సాగర్ అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పనులు చేయాలని మున్సిపల్ చైర్మన్ భర్త పొగకు విశ్వేశ్వర్ అధికారులపై ఒత్తిడి చేసి సాటి ఉద్యోగుల ముందు కొట్టడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఉద్యోగి జయరాం మాట్లాడుతూ శుక్రవారం సాయంత్రం 13వ వార్డుకు చెందిన భాస్కర్ రెడ్డి ఇల్లు మోటేషన్ విషయంలో మున్సిపల్ చైర్మన్ భర్త విశ్వేశ్వర్ ఉద్యోగుల విధులలో కలుగజేసుకుని నిబంధనలకు విరుద్ధంగా చేయలెని పనులను మున్సిపల్ చైర్మన్ భర్త పేరు చెబితే చేయాలని ఒత్తిడి చేస్తూ దుర్భాషలాడి దాడికి కాల్పడ్డారని అన్నారు. స్త్రీ పురుషులు సమానమే అని భారత రాజ్యాంగం ద్వారా ప్రజా సేవా కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధులుగా ఎన్నికల్లో గెలిచిన మహిళలకు అధికారం ఇవ్వకుండా ఆడవారు స్థానంలో , పేరు పెత్తనాల కోసం భర్తలు అధికారం చలాయించడం చట్ట విరుద్ధమని అన్నారు. ఉద్యోగులు తప్పు చేస్తే సామాన్య పౌరులు సైతం పై అధికారుల ద్వారా తగు చర్యలు తీసుకొని శిక్షిస్తున్నారన్నారు. అలాంటిది ఓ మాజీ జెడ్పిటిసి..మున్సిపల్ అభివృద్ధికి కృషి చేయవలసిన మున్సిపల్ చైర్మన్ భర్త అకారణంగా ప్రభుత్వ ఉద్యోగిపై నీచాతి నిజమైన పదజాలంతో దుర్భాషలాడుతూ దాడికి పాల్పడడం తీవ్ర మనోవేదనకు గురి చేసిందని అన్నారు. నిజాయితీగా పని చేసే ప్రజా ప్రతినిధులే అయితే గత ఐదేళ్ల కాలంలో మున్సిపల్ కార్యాలయంలో ఎందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. మున్సిపల్ కార్యాలయంలో మహిళా చైర్మన్ అధికారం కాకుండా కేవలం పురుషాహంకరంతో తమ ఆదిపత్యం చెలాయించుకోవడానికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయలేదని పేర్కొన్నారు. మొగినీ కొట్టి మూలాలు కొట్టినట్లు.. ప్రభుత్వ ఉద్యోగిని కొట్టి పోలీస్ స్టేషన్లో మున్సిపల్ ఉద్యోగి లంచగొండితనానికి పాల్పడ్డాడని ఫిర్యాదు చేయడంతో , ఉద్యోగి జయరామ్ మున్సిపల్ చైర్మన్ భర్త విశ్వేశ్వర్ పై ఎఫ్ఐఆర్ కేసు నమోదు చేసినట్లుగా పేర్కొన్నారు.

## ఎడిటోరియల్

# బిల్లు భారం

ట్రూఅప్ చార్జీల పేరిట వినియోగదారుల నుంచి రూ.6,072 కోట్ల అదనపు ఎలక్ట్రిసిటీ బిల్లుల వసూళ్లకు రాష్ట్ర ప్రభుత్వం ఒడిగట్టడం దుర్మార్గం. నిత్యావసర వస్తువులు సహా అన్నింటి ధరలూ ఆకాశాన్నంటుతున్న వేళ, ఉపాధి సన్నగిల్లి ఆదాయాలు దిగజారుతున్న సమయాన సర్కారు మోదిన విద్యుత్ భారం ప్రజలకు శరాఘాతం. ఫ్యూయల్ అండ్ పవర్ పర్చేజి కాస్ట్ అడ్జెస్ట్‌మెంట్ (ఎఫ్‌పిపిసిఎ) మాటున మూడేళ్ల కింద 2022-23లో వాడుకున్న కరెంట్‌కు ఇప్పుడు వినియోగదారుల నుంచి బిల్లులు బాదేందుకు అనుమతించాలని విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కం) ఎ.పి. విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సి)ని కోరగా వెను వెంటనే బహిరంగ విచారణ తతంగం ముగించిన మండలి, ట్రూఅప్ చార్జీల వసూళ్లకు అనుమతిస్తూ శుక్రవారం ఉత్తర్వులిచ్చేసింది. ప్రజలపై చార్జీలు మోదొద్దని పలు సంస్థలు, పార్టీలు, ప్రజలు విన్నవించినా కనికరించలేదు. పైగా డిస్కంలు రూ.8,114 కోట్ల వసూళ్లకు అనుమతి కోరగా రూ.2 వేల కోట్లు తగ్గించామని, అది ప్రజలకు తామిచ్చిన పెద్ద ఊరట అని సమర్ధించుకోవడం పెద్ద దగా. ఈ డిసెంబర్ మొదలుకొని 15 మాసాలపాటు బిల్లులు గుంజుతారు. నెలకు యూనిట్‌కు గరిష్టంగా రూ.1.58 వంతున అదనంగా జనం గోళ్లూడగొట్టి వసూలు చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైంది.తమకు అధికారమిస్తే కరెంట్ బిల్లులు నియంత్రిస్తామని, సోలార్ పథకం ద్వారా బిల్లుల భారం తగ్గిస్తామని టిడిపి కూటమి ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు హామీ ఇచ్చింది. చంద్రబాబు మారారని ఆశ పడ్డ వారి ఆశలు ఆవిరి కావడానికి నాలుగు మాసాలు పట్టలేదు. తామైతే 35 శాతం బిల్లులు తగ్గించేవారమని ప్రతిపక్షంలో ఉండగా బాబు చాలా తడవలు వల్లెవేశారు. తగ్గించడమేమో, 44 శాతం పెంచడం అమానుషం. చార్జీల పెంపుపై ఇఆర్‌సి ఆర్డర్‌ను చూసి కొత్తగా ఆశ్చర్యపడాల్సిందేమీ లేదు. కూటమి ప్రభుత్వం వచ్చీరాగానే పవర్ సెక్టార్‌పై విడుదల చేసిన వైట్ పేపర్‌లో చార్జీల పెంపుపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంగానే శెలవిచ్చారు. జనమే గ్రహించలేకపోయారు. 2022-23, 2023-24 ఇంధన సర్దుబాటు చార్జీల బకాయిలు రూ.17,137 కోట్ల వరకు ఉన్నాయన్నారు సిఎం. వాటిలో 6,072 కోట్ల వసూళ్లకు లైన్‌క్లియర్ చేశారు. ఇంకా 11,826 కోట్ల బకాయిలున్నాయి. ఈ పూర్వరంగంలోనే వాటినీ వసూలు చేస్తామని విద్యుత్ శాఖా మంత్రి తాజాగా కుండబద్దలు కొట్టారు. ట్రూఅప్ చార్జీల వసూళ్లకు కూటమి సర్కారు చెప్పే సాకు గత ప్రభుత్వ నిర్వాకం. అది నిజమే. కానీ ఈ ప్రభుత్వానికి ప్రజలపై భారం వేయొద్దన్న ఆలోచన ఉన్నట్లయితే ట్రూఅప్ భారం తాను భరించి జనానికి ఉపశమనం కలిగించొచ్చు. గతంలో ట్రూఅప్ వసూళ్ల పిటిషన్లను ఇఆర్‌సి చెంతకు చేరకుండా చేసిన అనుభవం టిడిపికి ఉండింది కూడా.

పవర్ సెక్టార్‌లో ఒకటవ, రెండవ దశల 'సంస్కరణ'లను తానే అమలు చేశానని, చేయబోయేది 3.0 రిఫార్మ్స్ అని శ్వేతపత్రంలో సిఎం ప్రకటించారు. ఇక్కడ సంస్కరణలు అంటే ప్రజలకు మంచి చేసేవి కావు. ప్రపంచబ్యాంక్ ఆదేశాలు. ప్రభుత్వ రంగాన్ని ధ్వంసం చేసి ప్రైవేటు, కార్పొరేట్లకు అడ్డంగా దోచిపెట్టేవి. ఎలక్ట్రిసిటీ బోర్డు విభజన, జెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్కంలు, ఇఆర్‌సి, పిపిఎలు, షార్ట్‌టర్మ్ కొనుగోళ్లు అందులో భాగమే. ఏనాడో కాల్చిన కరెంట్‌కు కొన్నేళ్ల తర్వాత బిల్లులు కట్టాలన్న ఎఫ్‌పిపిసిఎ విధానమూ అంతే. కేంద్రంలో మోడీ ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల చట్టం ప్రతిపాదిస్తే టిడిపి, జనసేన, వైసిపి పోటీ పడి మరీ జైకొట్టాయి. సదరు పార్టీల ఏలుబడిలో కరెంట్ బిల్లులు తగ్గుతాయనుకోవడం అత్యాశ, అవివేకం. బిజెపి సంస్కరణలు కార్పొరేట్ల యథేచ్ఛ దోపిడీకి దారులు వేస్తాయి. ప్రజలపై పెనుభారాలు మోపుతాయి. ఇప్పటికే గ్రీన్, విండ్, థర్మల్, సోలార్, పంప్డ్ స్టోరేజి పేరిట విద్యుత్ రంగాన్ని అదానీకి ఏ విధంగా కట్టబెడుతున్నారో చూస్తున్నాం. బిజెపి విధానాల అమలు విషయంలో వైసిపి, టిడిపి కూటమి ఒకటే. ట్రూఅప్ చార్జీల వసూలు నిర్ణయాన్ని కూటమి సర్కారు ఉపసంహరించుకోవాలి. ప్రభుత్వ మెడలు వంచేందుకు ప్రజలు నాటి బషీర్‌బాగ్ ఉద్యమ స్ఫూర్తిని కనబరచాలి.

# పేదరికం - సంపద -గతితర్కం



"దేశాల సంపద పెరుగుదలకు దోహదం చేసే అంశాలు ఏవి? ఆటంకపరిచే అంశాలు ఏవి?" అన్న విషయం మీద చేసిన పరిశోధనలకు గాను ముగ్గురు అమెరికన్ ఆర్థికవేత్తలకు ఈ ఏడాది నోబెల్ బహుమతి (సరిగ్గా చెప్పాలంటే అది రిక్స్ బ్యాంక్ బహుమతి) దక్కింది. సంపద పెరుగుదలలో ఆ యా దేశాలలో ఉనికిలో ఉండే వ్యవస్థలు కీలక పాత్ర పోషిస్తాయని వారి పరిశోధనలో నిర్ధారించారు. ఎన్నికల ప్రజా స్వామ్యం వంటి పశ్చిమ దేశాల వ్యవస్థలు సంపద పెరుగుదలకు దోహదం చేస్తాయని వారు తెలిపారు. వలసవాదం ఎక్కడెక్కడ "వలస వచ్చిన వారితో స్థిర నివాసాలు" ఏర్పరచిందో అక్కడల్లా సంపద బాగా వృద్ధి చెందిందని వారు నిర్ధారించారు. అటువంటి స్థిర నివాసాలు ఏర్పరచకుండా, వలసల నుండి "పిండుకునే వ్యవస్థలను" మాత్రమే ఏర్పరచిందో అటువంటి చోట్ల అవి సంపద వృద్ధికి హానికరంగా పరిణమించాయని భావించారు.

ఈ ఆర్థికవేత్తల పరిశోధన, నిర్ధారణలు అనేక విమర్శలకు దారి తీశాయి. పశ్చిమ దేశాల మాదిరి ప్రజాస్వామ్య వ్యవస్థలు లేకుండానే తూర్పు ఆసియా దేశాలు ఆర్థికాభివృద్ధిలో విజయాలు సాధించాయని, దానితోబాటు ఆ దేశాలు అవినీతి రహితంగా వృద్ధి చెందాయని, అదే పశ్చిమ దేశాలు వేగంగా వృద్ధి చెందిన కాలంలో వృద్ధి తోబాటు తీవ్ర స్థాయిలో అవినీతి కూడా చోటు చేసుకుందని విమర్శకులు అన్నారు. తమ వెంట తమ బంధుమిత్రులను, అనుచరులను తెచ్చుకుని కొత్త ప్రదేశాలలో స్థిరనివాసాలు ఏర్పరచుకోవడం జరిగిందే తప్ప తక్కిన వారిని అనుమతించలేదని మరికొందరు అన్నారు. పశ్చిమ దేశాల వ్యవస్థలను పవిత్రమైనవిగా చిత్రించే ప్రయత్నం చేశారే తప్ప వలసవాదం సాగించిన అణచివేతను వారి పరిశోధన విస్మరించిందని మరి కొందరు అన్నారు.ఇక్కడ మనం ఆ పరిశోధకుల వాదనల లోతుల్లోకి గాని, వారిని విమర్శించే వారు సహేతుకంగా విమర్శించినా, లేకున్నా, ఆ విమర్శల లోతుల్లోకి గాని పోవడం లేదు. అటు పరిశోధకులు, ఇటు విమర్శకులు ఇరు పక్షాలూ వృద్ధి, వెనుకబాటుతనం గురించి వ్యక్తం చేసిన అవగాహనలోనే మౌలికమైన లోపం ఉందన్న సంగతిని నొక్కి చెప్పదలుచుకున్నాను. పేదరికం అంటే ఆర్థిక వృద్ధి లేకపోవడమే అని వారు భావిస్తున్నారు. వృద్ధితోబాటు పేదరికం కూడా పెరుగుతుందన్న గతితార్కిక అవగాహన వారికి లోపించింది. ఒక దేశాన్ని మొత్తంగా ఒక జాతిగా పరిగణిస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థలున్న దేశాలు ఆర్థికవృద్ధి చెందాయని, కొల్లగొట్టే వ్యవస్థలు ఏర్పడిన దేశాల్లో ఆర్థిక వెనుకబాటుతనం ఉన్నదని వారు నిర్ధారించారు. కొన్ని దేశాలు ముందుకు పోయినందువల్లే మరికొన్ని దేశాలు వెనుకబడిపోయాయన్నది అంతర్లీనంగా వారి వాదన సారాంశం. వారు విస్మరించిన అంశం ఏమంటే, అసలు పెట్టుబడిదారీ ఆర్థికవృద్ధి అంటేనే దానితోబాటు పేదరికం కూడా పెరుగుతుందన్న మౌలిక వాస్తవం. దీనినే ఏంద్రి గుండెర్ ఫ్రాంక్ "వెనుకబాటుతనపు అభివృద్ధి" అన్న పదంతో వర్ణించారు. వెనుకబాటుతనం అంటే వృద్ధి లేకపోవడం కాదని, సంపద వృద్ధి చెందే క్రమంలోనే వెనుకబాటుతనం కూడా వృద్ధి చెందుతుందని దానర్థం. సంపద పెరుగుదలతోబాటు పేదరికం కూడా పెరుగుతుందనే మౌలికాంశాన్ని రిక్స్ బ్యాంక్ బహుమతి గ్రహీతలు పూర్తిగా విస్మరించారు.సంపద పెరగడంతోబాటు పేదరికం ఎందుకు పెరుగుతుంది? కొన్ని దేశాలు ఆర్థిక వృద్ధి సాధించగా మరికొన్ని దేశాలు ఎందుకు వెనుకబడిపోతాయి?


పెట్టుబడిదారీ ఆర్థికాభివృద్ధి అనివార్యంగా కొల్లగొట్టి పోగేసుకున్న పెట్టుబడితో ముందుకు సాగుతుంది. అలా కొల్లగొట్టబడ్డ చిన్న చిన్న ఉత్పత్తిదారులంతా పేదరికంలోకి దిగజారిపోతారు. పెట్టుబడిదారీ వ్యవస్థ వారిలో ఒక చిన్న భాగాన్ని మాత్రమే తన పెట్టుబడిదారీ ఉత్పత్తి వ్యవస్థలోకి కార్మికులుగా, ఉద్యోగులుగా ఇముడ్చుకుంటుంది. ఒకపక్క కొల్లగొట్టే ప్రక్రియ కొనసాగుతూనే వుంటుంది. మరోపక్క పెట్టుబడిదారీ వ్యవస్థలో స్థానం పొందలేని వారంతా పేదరికంలోకి దిగజారిపోతూనే వుంటారు. ఒకవేళ పేదరికంలోకి జారిపోయిన వారి సంఖ్య పెరగకపోయినా, వారి పేదరికం మాత్రం పెరుగుతూనే వుంటుంది. కొల్లగొట్టి పోగేసుకోవడం అనే పెట్టుబడిదారీ క్రమం నిరంతరాయంగా కొనసాగే ప్రక్రియ. అందుచేత పేదలూ పెరుగుతూంటారు. వారి పేదరికమూ పెరుగుతూపోతుంది.

అందువల్లనే పెట్టుబడిదారీ వ్యవస్థలో ఒకవైపు సంపద పోగుబడుతూ వుంటే మరోపక్క పేదరికం కూడా పెరుగుతూనే వుంటుంది. ఈ పెట్టుబడిదారీ విధానంలో సంపద పోగుబడే తీరును మొత్తంగా చూడకుండా, విడివిడిగా చూడడం వల్ల సమగ్రమైన అవగాహన ఏర్పడకుండా పోతుంది.1850 దశకం నుండి 1914 (మొదటి ప్రపంచ యుద్ధం) వరకూ పెట్టుబడిదారీ వ్యవస్థ సుదీర్ఘకాలం పాటు వేగంగా వృద్ధి సాధించింది. ఈ కాలంలో పెట్టుబడిదారీ విధానం ఒక ప్రపంచవ్యాప్త వ్యవస్థగా బలపడింది. బ్రిటన్ నుండి యూరప్ ఖండానికి మొత్తంగా విస్తరించింది. యూరప్ నుండి శీతల ప్రదేశాలైన కెనడా, అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా వంటి చోట్లకు వలసలు పోయారు. (ఈ దేశాలనే "కొత్త ప్రపంచం" అని అంటారు) అక్కడికి కూడా పెట్టుబడిదారీ విధానం విస్తరించింది. ఇలా వలసలు పోయి స్థిరపడిన దేశాలకు యూరప్ నుండి పరిశ్రమలు కూడా తరలివెళ్ళాయి. బ్రిటన్ ఈ కొత్త ప్రాంతాల నుండి దిగుమతులకు తన దేశంలో అవకాశాలు కల్పించింది. దానితోబాటు తన దేశం నుండి ఈ దేశాలకు పెట్టుబడిని ఎగుమతి చేసింది. ఇలా ఇతర దేశాలకు వలస పోయి ఆక్రమించుకుని పెట్టుబడిదారీ వ్యవస్థను విస్తరించడాన్ని "సెటిలర్ కొలోనియలిజం" అని అంటాం. పెట్టుబడిదారులతో బాటు యూరప్ నుండి కొత్త ప్రదేశాలకు యూరప్ ఖండపు ప్రజానీకం పెద్ద సంఖ్యలో తరలిపోయారు.1810 దశకం నుండి (నెపోలియన్ యుద్ధాల కాలం 1803-1815) మొదటి ప్రపంచ యుద్ధకాలం వరకూ మధ్యలో కనీసం 5 కోట్లమంది యూరప్ ఖండం నుండి వలసలు పోయారని అంచనా. ఇలా వలసలు పోయినవారు తాము ప్రవేశించిన చోట స్థానికుల నుండి భూములను లాక్కున్నారు. చావగా మిగిలిన స్థానికులను కొద్దిపాటి భూభాగాలలోకి నెట్టి అక్కడికే వారిని పరిమితం చేశారు. అత్యధికంగా వలసలు బ్రిటన్ నుండే జరిగాయి. ఆ కాలంలో బ్రిటన్‌లో ఎంత జనాభా పెరిగిందో, అందులో సగం పైగా సంఖ్యలో వలసలు పోయారు.ఇలా కొత్తగా ఆక్రమించుకుని స్థిరపడిన దేశాలనుండి ముడిసరుకులను, పారిశ్రామిక ఉత్పత్తులను తన దేశంలోకి దిగుమతి చేసుకునే అవకాశాన్ని బ్రిటన్ కల్పించింది. దానితోబాటు తన దేశం నుండి ఆ "కొత్త ప్రపంచానికి" పెట్టుబడులను ఎగుమతి చేసింది. ఆ క్రమంలో చాలా పెద్ద స్థాయిలో "చెల్లింపుల లోటు"ను కొనసాగించింది. ఇలా పెద్ద స్థాయిలో ఆ "కొత్త ప్రపంచం" నుండి సరుకులను దిగుమతి చేసుకోవడం వలన నిజానికి బ్రిటన్‌లో ఉన్న పరిశ్రమల సరుకులు మిగిలిపోయి, బ్రిటిష్ పరిశ్రమలు మూతబడే ప్రమాదం ఏర్పడి వుండాలి. కాని అలా జరగలేదు. దానికి కారణం తమ వద్ద ఉన్న అధికోత్పత్తినంతటినీ బ్రిటన్ ఉష్ణమండల దేశాలకు (భారతదేశం వగైరా) ఎగుమతి చేసింది. దాని ఫలితంగా ఈ ఉష్ణమండల దేశాలలో అంతవరకూ నడిచిన పరిశ్రమలు కాస్తా మూతబడ్డాయి. ముఖ్యంగా సాంప్రదాయ చేతివృత్తులన్నీ దెబ్బ తిన్నాయి. వారి ఆదాయాలు బాగా పడిపోయి తీవ్ర పేదరికంలోకి వారంతా నెట్టబడ్డారు. ఇలా చితికిపోయిన వృత్తుల్లో నేత వృత్తి ప్రధానమైంది.

"కొత్త ప్రపంచపు" దేశాల నుండి బ్రిటన్ దిగుమతి చేసుకున్న సరుకులకు చెల్లించవలసిన మొత్తం లోటుగా పెరిగిపోయింది. ఆ లోటును భర్తీ చేయడానికి ఉష్ణ దేశాలకు అమ్మిన సరుకుల ద్వారా వచ్చిన సంపదను వాడుకున్నారు. ఉష్ణదేశాల నుండి బ్రిటన్ కొనుగోలు చేసిన ముడి సరుకుకు చెల్లించవలసిన మొత్తాన్ని చెల్లించకుండా తమ వద్దే అట్టిపెట్టుకుని దానితో తమ వ్యాపార చెల్లింపుల లోటును భర్తీ చేసుకున్నారు.అప్పట్లో భారతదేశం నుండి యూరప్‌కు, "కొత్త ప్రపంచ దేశాలకు", జపాన్‌కు భారీగా సాగుతూ వచ్చిన ఎగుమతుల కారణంగా వ్యాపార చెల్లింపులలో మిగులు చాలా ఎక్కువగా ఉండేది. ప్రపంచంలోని దేశాలలో ఇలా వ్యాపార చెల్లింపులలో మిగులును అత్యధికంగా కలిగి వుండిన దేశాల్లో భారతదేశం రెండో స్థానంలో ఉండేది. ఇంత భారీ మిగులును కాస్తా బ్రిటన్ అప్పనంగా కాజేసి తన వ్యాపార లోటును భర్తీ చేయడానికి వాడుకుంది. అప్పనంగా కాజేయడం ఎలా సాధ్యపడింది? బ్రిటన్ ప్రభుత్వం భారతీయ రైతుల నుండి భారీగా పన్నులు వసూలు చేసింది. అలా వచ్చిన సొమ్ముతోటే ఆ రైతుల నుండి ముడిసరుకులను కొనుగోలు చేసింది. అంటే అప్పనంగా కాజేసినట్టే కదా ? ఆ విధంగా మొదటి ప్రపంచ యుద్ధ కాలం దాకా దీర్ఘకాలం పాటు యూరప్ లోను, "కొత్త ప్రపంచం" లోను సాగిన పెట్టుబడిదారీ వృద్ధికి ప్రతిగా భారతదేశం తదితర ఉష్ణ మండల దేశాలలో పేదరికం పెరిగింది. తరచూ కరువులు సంభవించేవి.కెనడా, అమెరికా, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా వంటి "కొత్త ప్రపంచపు" దేశాలు వలస సామ్రాజ్యవాదానికి ఉదాహరణలైతే, భారతదేశం, తక్కిన ఆసియా, ఆఫ్రికా దేశాలు స్వాధీనపరుచుకున్న వలసలకు ఉదాహరణలు. భారతదేశం మొదటి నుంచీ పేద దేశం అని భావించడం తప్పు. మొఘల్ పాలకుల కాలంలో తలసరి ఆదాయం (1575 నాటి అబుల్ ఫైజల్ లెక్కల ఆధారంగా)తో పోల్చితే 1910 నాటికి ఐదో వంతుకు పడిపోయింది. బ్రిటిష్ పాలకులు అంత భారీగా కొల్లగొట్టారన్నమాట.

1850 నుండి సాగిన పారిశ్రామిక పెట్టుబడి విస్తరణ ఉష్ణ దేశాలలోని మిగులు సంపదను పీల్చి పిప్పి చేయడం ద్వారా సంభవించింది. ఆ దేశాల మార్కెట్లనూ బ్రిటన్ తన సరుకులతో ఆక్రమించింది. కొల్లగొట్టి పోగేసుకునే పెట్టుబడి క్రమం ఇది. దీని ఫలితంగా ఉష్ణ మండల దేశాల్లో పేదరికం పెరిగింది. ఇలా కొల్లగొట్టినన సంపద లబ్ధిదారులు మాత్రం యూరప్, "కొత్త ప్రపంచపు" దేశాలు. అక్కడ సంపద భారీగా పెరిగింది.

# రేషన్ కార్డుదారులకు గుడ్ న్యూస్.. సన్నబియ్యం పై ప్రభుత్వం కీలక ప్రకటన..!!



రేషన్ కార్డుదారులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ముఖ్యంగా సన్నబియ్యం పై ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతీ ఒక్కరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తామని ప్రభుత్వం తెలిపింది.పేదలకు ఉచితంగా సన్న బియ్యం అందిస్తామని ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 30.50 లక్షల రేషన్ కార్డు దారులకు ఉచితంగా ఆరు కిలోల సన్నబియ్యాన్ని అందించనున్నారు. ఈ సన్న బియ్యం జనవరి 2025 నుంచి రేషన్ షాపుల్లో పంపిణి చేయనున్నట్టు తాజాగా ప్రకటించారు. ఇదిలా ఉంటే వచ్చే నెలలో రాష్ట్రంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయనున్నారని ఇటీవలే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. గత ప్రభుత్వ హయాంలో పేదలకు రేషన్ కార్డులు అందలేదని.. తమ ప్రభుత్వ హయాంలో తప్పకుండా అమలు చేస్తామన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతా కుమారి అధికారులకు ఆదేశాలు





**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతా కుమారి అధికారులకు ఆదేశాలు**

**ప్రతి ఎన్యూమరేటూరు 150 నుంచి175 కుటుంబ సర్వే నిర్వహించాలి**

**సూపర్వైజర్లు 10 శాతం సర్వే వివరాలను ర్యాండమగా పరిశీలించాలి**

**స్థానిక సంస్థలు లేదా రెవెన్యూ ఆదనపు కలెక్టర్లను నోడల్ అధికారులుగా నియమించాలి**

**ప్రజలకు ఆధార్ కార్డులు రేషన్ కార్డులు ధరణి పట్టా పాస్ పుస్తకాలు అందుబాటులో ఉంచుకునే విధంగా విస్తృత ప్రచారణ జరపాలి**

**నిర్మల్ ప్రతినిధి( మన వెలుగు ) అక్టోబర్ 29 :**ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న విద్య, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక, రాజకీయ, కుల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి అధికారులను ఆదేశించారు. మంగళవారం, హైదరాబాద్‌లోని సెక్రటేరియట్ నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "సమగ్ర సామాజిక, ఆర్థిక, కుటుంబ సర్వేకు సంబంధించి విధివిధానాలను అధికారులకు వివరించారు. సర్వే నిర్వహణకు ఇప్పటికే 240 మంది అధికారులకు శిక్షణ అందించారు" అని తెలిపారు అంతకముందు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కూడా సమావేశంలో పాల్గొని సర్వేను పకడ్బందీగా నిర్వహించడానికి జిల్లా కలెక్టర్ ఆదేశించారు అని తెలిపారు జిల్లాలో సమగ్ర ఇక ఆర్థిక కుటుంబ సర్వే ఒకటవ తేదీ నుంచి ప్రారంభం అవ్వనున్న కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ ఆహ్మద్, కిషోర్ కుమార్, ప్రణాళిక అధికారి జీవరత్నం, విదశాఖమా అధికారులు సిబ్బంది లు పాల్గొన్నారు.